# సూర్య

నేటి దినపత్రిక

18వ సంవత్సరం

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,16 ఏప్రిల్ 2025 | 8 పేజీలు


# ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎంపీ మహేష్ అభినందనలు





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందించారు.ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఏలూరు శ్రీ భారతి జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థి యు.జస్వంత్ ఎంపీసీలో 990 మార్కులు,

- తరువాయి 2లో..

## జల్ జీవన్ మిషన్ ద్వారా

# ప్రతి ఇంటికి రక్షిత తాగునీరు

**వేలాది కోట్ల ఖర్చు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం**

**సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన కేంద్రమంత్రి వర్మ**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు జల్ జీవన్ మిషన్ ద్వారా అందించేందుకు వేలాది కోట్ల రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వం వెచ్చిస్తోందని కేంద్ర ఉక్కుభారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. మంగళవారం సాయంత్రం బిజెపి నరసాపురంపార్లమెంట్ కార్యాలయంలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ద్వారా రిఫర్ చేసిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సుమారు 10 లక్షల రూపాయల చెక్కులను కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో పథకాలు నిలిపివేశారని, కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని పథకాలు తిరిగి ప్రారంభించా మన్నారు.రక్షిత నీరు లేకపోవడం వల్లే ప్రజలు రోగాల బాధపడుతున్నారని, అందుకే కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ద్వారా వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది అన్నారు.

వైసిపి ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ నిధులు ఖర్చు చేయని కారణంగా పనులు నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం కోరిక మేరకు 2028 వరకు జల్ జీవన్ మిషన్ రాష్ట్రంలో పొడిగించడం వల్ల తాగునీటి




సమస్య తిరనుంది అన్నారు.వైద్య ఖర్చులు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారి కోసం సీఎం రిలీఫ్ ఫండ్, పిఎం రిలీఫ్ ఫండ్ నుండి కూడా వైద్య ఖర్చులకు నిధులను మంజూరు చేయించుతున్నామని కేంద్రమంత్రి వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, జిల్లా మాజీ అధ్యక్షులు నార్ని తాతాజీ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ, బిజెపి భీమవరం నియోజవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర, పడమర టౌన్ అధ్యక్షులు వబిలిశెట్టి ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వంతో పని చేసే కూటమి ప్రభుత్వాన్ని

# ఆశీర్వదించండి

**16 మందికి పేదలకు సీఎం సహాయ నిధి**

**రూ.17.5 లక్షలు అందజేత..మంత్రి రామానాయుడు**




**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 16 మంది పేదలకు వైద్య సాయంగా రూ17లక్షల 5వేల రూపాయలను కుటమి నాయకులతో కలిసి మంత్రి రామానాయుడు అందజేశారు. ఇలా ప్రతి వారం వారం లక్షల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. మానవత్వంతో పేద వర్గాలకు వైద్య సాయం అందిస్తున్న కుటమి ప్రభుత్వాన్ని ప్రభుత్వంను ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు.

## జాతీయ రహదారుల భూసేకరణ, నిర్మాణ పనులు

# వేగవంతం చేయాలి..

**అధికారులకు ఇంచార్జి కలెక్టర్ ధాత్రిరెడ్డి ఆదేశం**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో జాతీయ రహదారి నిర్మాణ పనులకు సంబంధించి భూసేకరణ,నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లాఇంచార్జ్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణ, భూసేకరణ అంశాలపై అధికారులతో ఇంచార్జ్ కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నుండి దేవరపల్లి 365బిజి (గ్రీన్ ఫీల్డ్ హైవే)నకు

- తరువాయి 2లో..

# విద్యార్థులను భావిభారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి

- పాఠశాల స్థాయి నుండి ఉపాధ్యాయులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచాలి
- 50 హైస్కూళ్లకు రూ.2 కోట్ల విలువైన ప్రయోగ పరికరాలు అందించిన ఎంపీ








**ఏలూరు,మేజర్‌న్యూస్ :** నేటి విద్యార్థినీ, విద్యార్థులను రేపటి భావి భారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అన్నారు.జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలలకు 2 కోట్ల విలువైన ప్రయోగ పరికరాలను అందించే కార్యక్రమాన్ని స్థానికప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంపీ మహేష్ ప్రారంభించారు.ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాపాల్గొన్న ఎంపీమాట్లాడుతూ విద్యాద్వారానే అభివృద్ధి సాధ్యమని,దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉందన్నారు.శాస్త్ర సాంకేతిక రంగాలలో మన దేశం అభివృద్ధి పథంలో పయనిస్తున్నద న్నారు. పాఠశాలల స్థాయి నుండి విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించాలని,ప్రతీ విషయాన్నీ తెలుసుకోవాలనే ఉత్సుకతను విద్యార్థులలో రేకెత్తినప్పుడేవారుజీవితంలో ముందుకు వెళ్తారన్నారు.రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంపొందించేందుకు ఎంతోప్రాధాన్యతను ఇస్తున్నారని అన్నారు. జిల్లాలోని ప్రతీ మండలంలో2ఉన్నత పాఠశాలలలను గుర్తించి, ఒకొక్క పాఠశాలకు 4లక్షలరూపాయలు విలువచేసే ప్రయోగ పరికరాలు అంధిస్తున్నానన్నారు. వీటిని చక్కగా వినియోగించుకుని విద్యార్థులు విద్యని అభ్యసించి అభివృద్ధిలోకి రావాలని,అదేసమయంలో సెల్ ఫోన్‌లో సామజిక మాధ్యమాలకు బానిస కావద్దన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని పెంపొందించేవిధంగా 2కోట్ల రూపాయలతో ప్రయోగ పరికరాలు అందించడం అభినందించదగిన

- తరువాయి 2లో..

# మంచి రోజులు వచ్చాయి రైతులకు మంచి చేసే కూటమి ప్రభుత్వం వచ్చింది...





**రాజవోలు గ్రామంలో రైతులకు**

**వ్యవసాయ యాంత్రీకరణలు అందించిన ఎమ్మెల్యే గోరంట్ల...**

**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో:**మంచి రోజులు వచ్చాయని రైతులకు మంచి చేసే కూటమి ప్రభుత్వం వచ్చిందని, రైతన్నకు పెద్దపీట వేసే విధంగా ప్రభుత్వం ముందుకెళుతుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు.మంగళవారం రాజవోలు గ్రామంలో మూడు కిషీ ట్రాక్టర్లు (పవర్ టిల్లర్) ఒక రోటోవేటర్, బ్యాటరీ స్ప్రేయర్లు అర్హులైన రైతులకు ఎమ్మెల్యే గోరంట్ల అందించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను నట్టేట ముంచేసిందని, రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించకుండా మిల్లులకు తోలిన ధాన్యానికి సొమ్ములు చెల్లించకుండా నెలల తరబడి కాలయాపన చేసి రైతులను దగా చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు బడ్జెట్ కేటాయింపులో కూడా పెద్దపీట వేసిందని, వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా కిషీ ట్రాక్టర్ (పవర్ టిల్లర్) మొత్తం ధర 2,29500/- ప్రభుత్వ సబ్సిడీ 1లక్ష రూపాయలు, రైతు చెల్లించవలసింది 129500/-, రోటోవేటర్ మొత్తం ధర 132600/- ప్రభుత్వ సబ్సిడీ 50000/- రైతు చెల్లించవలసినది 82600/-, బ్యాటరీ స్ప్రేయర్లు మొత్తంగా 4590/- ప్రభుత్వ సబ్సిడీ 1000 రూపాయలు రైతు చెల్లించవలసినది 3590/- ఇలా అనేక రకాల యాంత్రీకరణలను అర్హులైన రైతులకు అందిస్తున్నామని, రైతు వద్ద నుండి ధాన్యాన్ని మిల్లుకు చేర్చిన 48 గంటల లోపు సొమ్ములు రైతులు ఖాతాలోకి చేరుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల తెదేపా అధ్యక్షుడు మచ్చేటి ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, మార్ని వాసుదేవ్, ఎం.పి.డి.వో డి.శ్రీనివాసరావు, ఏ.వో భీమరాజు, నిమ్మలపూడి రామకృష్ణ, కురుకూరి కిషోర్, వల్లేపల్లి శ్రీరామ్ చౌదరి, గాలి వెంకటేశ్వరరావు చాపల వెంకటరావు, మట్ట శ్రీను, బొప్పన శ్రీను, అంగర రాజు, ఒకలపూడి ఆదినారాయణ, ముత్యాల రామారావు, మరపట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కూపర్ భాను అంబేద్కర్‌కు జిల్లా కలెక్టర్ సత్కారం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కోర్టు హాల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కూపర్ భాను అంబేద్కర్ ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా అధికారులతో కలిసి ఘనంగా సత్కరించి, ఆయనకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అనాథ మృతదేహాలను ఉచితంగా స్వయంగా అంత్యక్రియలు చేయడం చాలా సహసంతో కూడిన పని అని, ఇటువంటి సేవా దృక్పథంతో పనిచేయడానికి ఎంతో పెద్దమనసు ఉంటేనే తప్ప ఇటువంటి కార్యక్రమాలను చేయలేరని ఈ సందర్భంగా అంబేద్కర్ ను కొనియాడారు. ఇటీవల ఒక దినపత్రికలో ప్రచురితమైన అతడే ఆ నలుగురు అనే క్యాప్షన్‌తో కూపర్ భాను అంబేద్కర్ గురించి ఒక వార్త ప్రచురితమైందని, ఆ వార్తను చూసిన వెంటనే అతనిని సత్కరించాలని సంకల్పించుకున్నానని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాకినాడ పట్టణంలో ఉంటూ భార్య ఇద్దరు కుమారులు ఉన్న అంబేద్కర్ కాకినాడ సమీప ప్రాంతాలలోని అనాథ మృతదేహాలను స్వయంగా అంత్యక్రియలు చేయడం అంటే పెద్ద సాహసమని కలెక్టర్ అన్నారు. సమాజంలో అందరికీ ఆదర్శప్రాయమైన పని చేస్తున్న అంబేద్కర్ ను ఆయనను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కూపర్ అంబేద్కర్ యొక్క కుటుంబ సభ్యులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు, పలువురు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు చెల్లించాలి

**- నేషనల్ హెల్త్ మిషన్ ఆవిర్భావ సభలో**
**జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.బేబిరాణి డిమాండ్**
**- డిమాండ్ల సాధనకై ఆగస్టులో**
**ఆశాల దేశవ్యాప్త నిరవధిక సమ్మెకు సిద్ధం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నేషనల్ హెల్త్ మిషన్ ప్రారంభించి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కచేరిపేట అంబేద్కర్ భవన్లో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎన్.హెచ్.ఎం. ఆవిర్భావ దినోత్సవం అంబేద్కర్ చిత్రపటానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సభకు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నర్ల ఈశ్వరి, మలకా నాగలక్ష్మీ, ఎం.లక్ష్మీ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరయిన జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి. బేబిరాణి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్లోనే ఆశాలకు అధిక వేతనం చెల్లిస్తున్నట్లు కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అసెంబ్లీ సాక్షిగా అసత్యాలను ప్రసారం చేస్తుందని విమర్శించారు. తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కంటే ఆశా కార్యకర్తలకు అధిక వేతనం చెల్లిస్తున్నారని తెలియజేశారు. తక్షణం ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేలు రాష్ట్రంలో అమలు చేయాలని, నేషనల్ హెల్త్ మిషన్ ను సంస్థాగతం చేసి ఆశా కార్యకర్తలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ విజయవంతం చేయడంలో క్రింది స్థాయి పనిచేసే ఆశా కార్యకర్తల పని కీలకమైందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎన్.హెచ్.ఎం లక్ష్యాలు పూర్తిచేయడంలో ఆశాల కృషిని గుర్తించిందని తెలిపారు. రాష్ట్రంలో మాత్రం ఆశాలకు సంబంధం లేని అనేక ఇతర పనులను అప్పగించి పనిభారం పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆశాలకు 21వేలు వేతనం చెల్లిస్తామని ప్రకటించి యూటర్న్ తీసుకుని అలాంటి ఉద్దేశం లేదని రెండవరోజే మాట మార్చడం బీజేపీ రాజకీయ దివాళాకోరు విధానాలకు సాక్ష్యమని ఎద్దేవా చేశారు. పెన్షన్ ప్రకటించిన తర్వాతే ఆశా కార్యకర్తలను రిటైర్మెంట్ చేయాలని, ఆశా కార్యకర్తలకు స్కూటర్లు అందించాలని, ప్రతి పీహెచ్సీలో ఆశాలకు వెయిటింగ్ హాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రవతి సౌహార్ద సందేశం ఇచ్చారు. సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, నగర కోకన్వీనర్ పలివేల వీరబాబు, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, షేక్ పద్మ, రాణి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఆఫీస్ బేరర్స్ ఆశాజ్యోతి, ఎం.లలిత, ఏ.పద్మావతి, కే.మరియా రత్నం, కె.గంగా భవాని, ఎం.బేబి, వి.ఉమావతి, ఎం.భారతి, రమణమ్మ, లోవకుమారి, చెక్కల వేణి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎంపీ మహేష్ అభినందనలు

మొదటిపేజీ తరువాయి

మొదటి సంవత్సరం విద్యార్థి కె.ధనుష్ ఎంపీసీలో 464 మార్కులు సాధించారు.ఏలూరు శాంతినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఇద్దరు విద్యార్థులు పాఠశాల యాజమాన్యంతో కలిసి మంగళవారంఎంపీ మహేష్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విద్యార్థులకు శాలువాలు కప్పి సన్మానించారు. కష్టపడి కాకుండా ఇష్టంగా చదివి భవిష్యత్తులో ఉన్నతికి చేరుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ విద్యార్థులకు సూచించారు.

## జాతీయ రహదారుల భూసేకరణ, నిర్మాణ పనులు వేగవంతం చేయాలి..

మొదటిపేజీ తరువాయి

సంబంధించి భూసేకరణ ద్వారా సేకరించిన భూములలో కొందరు రైతులకు చెల్లించవలసిన పరిహారాన్ని వెంటనే చెల్లించి భూములను స్వాధీనం చేసుకోవాలని, నిర్మాణంలో భాగంగా హెచ్ టి విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. పామర్రు–దిగమర్రు 165 జాతీయ రహదారి నిర్మాణంలో కైకలూరు మండలం గోనేపాడు,తదితర గ్రామాలలో భూసేకరణ పనులనుసంబంధిత రైతులతో మాట్లాడిపూర్తి చేయాలన్నారు. జీలుగుమిల్లి– పట్టిసీమ వరకు నిర్మించే 365 బిబి జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ పనులు పూర్తి అయ్యాయని, రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రహదారి భవనాల శాఖాధికారులను ధాత్రిరెడ్డి ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, రహదారులు, భవనాల శాఖ అధికారులు, ఆయా మండలాలకు చెందిన తహసీల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

### విద్యార్థులను భావిభారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి

మొదటిపేజీ తరువాయి

విషయమన్నారు. జిల్లా పరిషత్ ద్వారా 50లక్షల రూపాయలతో విజయకేతనం పుస్తకాన్ని విద్యార్థులకు అందించామని, వీటి వినియోగంతో పాఠశాలల్లో ఉత్తీర్ణతా శాతం పెరిగిందన్నారు. ఇంచార్జి జిల్లా కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఏ రంగంలో అభిరుచి ఉందో తెలుసుకుని,ఆ రంగంలో వారికి ఉత్తమ విద్యను అందించి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంతటి ఉన్నత స్థానానికి చేరుకున్నానని, ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత ప్రమాణాలు కలిగిన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రయోగశాలను ఎంపీ ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు అందరూ కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ,ఇంచార్జ్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ లను దుశ్శాలువాలతో సత్కరించారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాఠశాల విద్యార్థినులతో సెల్ఫీదిగి, ప్రతీ ఒక్కరి వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి),డీఈఓవెంకట లక్ష్మమ్మ,సర్వశిక్షా అభియాన్ ఏపిసి పద్మకుమార్,నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్,కో ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు,స్థానిక కార్పొరేటర్ టి.అరుణకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ కుమార్, పూజారి నిరంజన్, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఏపి జెఏసి ఉమ్మడి కార్యదర్శిగా రామ్మోహన్ రావు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అసోసియేషన్ కార్యదర్శిగా కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి సాదనాల రామ్మోహన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా సాధనాలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అల్ నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ నగరపు చిన్న పాపారావు, కొప్పిశెట్టి కృష్ణ, ట్రెజరర్ గోపి, లక్ష్మణరావు, రామకృష్ణ ముమ్మిడి శ్రీనివాస్, టేకి శ్రీనులు కలిసి అభినందనలు తెలిపారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం





**– ఎంపీ పుట్టా మహేష్ కుమార్**
**– సీఎంఆర్ఎఫ్,ఎల్ఓసి ద్వారా 60 మందికి 58.47 లక్షల చెక్కులు పంపిణీ**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద54మందికి రూ. 48.47 లక్షలు, ఎల్ఓసి ద్వారా ఆరుగురికి రూ.10 లక్షలు మంజూ రు చేసిన చెక్కులను శాంతినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ పుట్టా మహేష్ మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని ఎంపీ తెలిపారు.సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని ఎంపీ స్పష్టం చేశారు.రాష్ట్రంలో మెరుగైన వైద్యం అందించడానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీ పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వ మంజు చేసిన చెక్కులను లబ్ధిదారులకు పారదర్శంగా అందిస్తున్నామని, ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని ఎంపీ సూచించారు. ప్రభుత్వ అధికారులకు వచ్చిన తర్వాత ఏలూరులో పార్లమెంట్ పరిధిలో తమ కార్యాలయం ద్వారా రూ.2 కోట్ల వరకు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు ఎంపీ వెల్లడి ంచారు. సీఎంఆర్ఎఫ్,ఎల్ఓసి అవసరమైన లబ్ధిదారులు ఎవరైనా, ఎప్పు డైనా పార్టీలకతీతంగా తమకార్యాలయానికి వచ్చిసేవలను సద్విని యోగం చేసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ సూచించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ గారపాటి రామసీత, ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## రుస్తుం బాధ వాసికి తెలుగుదేశం ప్రమాద బీమా



**నర్సాపురంరూరల్, మేజర్‌న్యూస్ :**మండలంలోని రుస్తుంబాద పంచాయతిలో జవ్వాది సత్య నారాయణ కుమారుడు జవ్వాది అజయ్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు.వారి కుటుంబం ఎప్పుడూ తెలుగుదేశం పార్టీకి విధేయులు వారి కుమారుడు ప్రమాద వశాత్తు మరణించి నందున తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్న వారికి 5లక్షల రూపా యలు టీడీపీ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా అందినది.వారి కుటుంబ సభ్యులు మంగళ వారంనర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజునీ కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ భీమా డబ్బులు అందకపోతే మా కుటుంబం రోడ్డున పడేది కావున మాకు ప్రతి విషయంలోనూ సహకారాలు అందించిన రామరాజుకి తెలుగుదేశం పార్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రినారా చంద్రబాబు నాయుడు కి,ఐటీశాఖ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమిషనర్



**నరసాపురం,మేజర్ న్యూస్:** మున్సిపల్ కమీషనర్ ఎం.అంజయ్య మంగళవారం పట్టణంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో డ్రైన్‌లు శుభ్రం చేయాలన్నారు. చెత్త సేకరణ కూడా ప్రతిరోజు నిర్వహించాలని, ప్రజ లనుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలోసానిటరి ఇన్స్పెక్టర్ పాత్రుడు, సానిటరి మేస్త్రి రమేష్ సచివాలయ సిబంది పాల్గొన్నారు.

# పశ్చిమ ఏజెన్సీలో భూ సమస్యలను పరిష్కరించాలి

**ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ**



**పోలవరం,మేజర్‌న్యూస్ :**పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలో భూ సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోలవరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నా ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ పశ్చిమ ఏజెన్సీలో భూ వివాదాలు పరిష్కారం చేయడంలో రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. భూ వివాదాలు తలెత్తినప్పుడు గిరిజనేతరుల భూమి రికార్డులు టైటిల్ వెరిఫికేషన్ చేయకుండా గిరిజనుల రికార్డులు తీసుకోనిరమ్మని తహసీల్దార్ చెప్పడం సరైంది కాదన్నారు.1/70,ఎల్ టి ఆర్ గిరిజన చట్టాలు ఉన్నా రెవిన్యూ అధికారులు అమలు చేయడం లేదన్నారు. గిరిజనుల హక్కులకు రక్షణ కల్పించాల్చిన అధికారులే ఉల్లాంఘిస్తున్నారని డిమాండ్ చేశారు.భూ వివాదాల్లో పోలీసులు జోక్యం పెరుగుతుందని గిరిజనులనే రికార్డులు తీసుకోని రమ్మనడం ఏ చట్టం చెబుతుందని అన్నారు.ఏళ్ల తరబడి ఎల్ టి ఆర్,1/70చట్టం భూములను సాగు చేస్తున్నా రెవిన్యూ రికార్డులలో నమోదు కావడం లేదన్నారు.గిరిజనులు సాగు చేస్తున్నా భూములలో 1బి,అడగంల్‌లో నమోదుచేసి హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.2011 సంవత్సరంలో ఇటికలకోట గిరిజనులకు కొంతమందికి పోడు భూములకు హక్కు పట్టాలు ఇచ్చినా అటవీ అధికారులు ఆ భూముల్లో సరిహద్దు పెట్టడం ఏమిటని అయన ప్రశ్నించారు.గిరిజనులకు హక్కు పట్టాలు ఉంటే సరిహద్దులు ఏ అధికారంతో వస్తున్నారని అన్నారు. అటవీ హక్కు చట్టం 2006ప్రకారం పోడు భూములు సాగు చేస్తున్న వారందరికీ హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మార్చి 17నుంచి 25వరకు బుట్టాయగూడెం,పోలవరం మండలాల్లో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించామని గుర్తు చేశారు. మండలంలో రహదారులు పాడైపోయాయని అన్ని రహదారులు పోయాలని అన్నారు.అన్ని రహదారులపై ఎత్తన కల్వర్టులు, వంతెనలు నిర్మాణం చేయాలని కోరారు.కొమ్ముగూడెం, వింజరం,కోయనాగంపాలెం గ్రామాలకు స్మశాన వాటిక స్థలం లేవని చనిపోయిని వారిని అంతక్రియలకు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఆ గ్రామాలకు స్మశాన వాటిక స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.అన్ని గ్రామాలకు మంచినీరు,డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తామ బాలరాజు, బొరగం భూచంద్రరావు, మడివి చలపతిరావు, కొమరం పోసిరత్నంపాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర

**: జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య**



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. టి.నరసాపురంలో వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) మండల సమావేశం వీరంకి వెంకట్రావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించబడింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణ చైతన్య మాట్లాడుతూ సిపిఐ సమ సమాజ స్థాపన కోసం నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన ఘనత సిపిఐకే దక్కుతుంది అన్నారు. ఉపాధి హామీ పథకం, సమాచారం హక్కు చట్టం,అటవీ హక్కుల చట్టం తేవడంలో సిపిఐ కీలక పాత్ర పోషించింది అన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేయాలి అన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు 10 దినాలు కల్పించి రోజు కూలీ 700 రూపాయలు ఇవ్వాలని ఆయన కోరారు. చట్టంలో పొందు పరచిన విధంగా పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేసి మజ్జిగ, మంచినీరు సరఫరా చేయాలి అన్నారు. ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలి అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచె వసంత రావు మాట్లాడుతూ పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాడిగడప జయరాజు, పాపారావు, పులి సత్యనారాయణ,పొదిల సుందరం, చవటపాం బాలశౌరీ తదితరులు పాల్గొన్నారు.

## 6 హామీలు అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం

**– ఉపాధి హామీ పనుల్లో కోతలు విధించడం తగదు**
**: ఎంపిపి రామయ్య**



**భీమడోలు,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 హామీలను అమలు చేయడంలో విఫలమయిందని,మండల పరిషత్ అధ్యక్షులు కనమాల రామయ్య ఆరోపి ంచారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన సభ్యులు లేవనెత్తిన సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు కోతలు విధించడం సరికాదన్నారు. ఇదేవిధంగా నెలలు తరబడి వేతన బకాయిలు చెల్లించని కారణంగా కూలీలు ఆకలి బాధలతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. గతంలో సర్పంచులకు, ఎంపిటిసిలకు. ఇచ్చే గౌరవ వేతనాలు బకాయిలు లేకుండా చెల్లించేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. నూతన విద్యా విధానం పేర వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్న విధానం వల్ల విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. దీనివల్ల ఉపాధ్యాయులకు ఉపాధి కరువవుతుందని పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





**ఎంపీ పుట్టా మహేష్, టిడిపి జిల్లా అధ్యక్షులు 'గన్ని' పిలుపు**

**ఏలూరు, మేజర్‌న్యూస్:** వంగాయగూడెం అంబేద్కర్ సెంటర్ యువత ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలసి పూలమాలలు వేసి నివాళు లర్పించిన ఎంపీ పుట్టా మహేష్.భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తి అని ఎంపి కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.

## ఐఎన్‌టిఎస్ఓ ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ





**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు శ్రీ చైతన్య పాఠశాల విద్యాబోధనలో చేస్తున్న కరిక్యులం బోధనతో విద్యార్థులు విద్యాపరంగా నిష్ణాతులుగా మారుతున్నారని, టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అన్నారు. పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఐ ఎన్ టి ఎస్ఓ ఒలింపియాడ్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి వివిధ అంశాలలో విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా భీమడోలులో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలను గన్ని అభినందించారు.

దీనిలో భాగంగా జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకున్న బి పవిత్రకు గన్ని ప్రశంసా పత్రాన్ని అందజేశారు ఇదే క్రమంలో అంశాల్లో విజేతలుగా నిలిచిన 142 మందికి బంగారు పతకాలు, ప్రత్యేక బహుమతులను గన్ని అందించారు. ఇటీవల కాలంలో నిర్వహించిన డాక్టర్ జిబి.ఎస్.రావు మెమోరియల్ జోనల్ కేరళ పోటీలలో విజేతగా నిలిచిన ఆరుగురు విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి.సోహిని, డీన్.వి భార్గవ కిరణ్, ఎఓ ముఖేష్ బాబు, ఒలింపియాడ్ ఇంచార్ జి. శీను పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో విప్ నాయకర్ సమీక్ష



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలోని మొగల్తూరు, నర్సాపురం మండలాల సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలతో జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను అధికారుల వద్ద వివరంగా విచారించి వాటిని తక్షణమే పరిష్కరించాలన్నారు.ముఖ్యంగా సీతారాంపురం, పేరుపాలెం, కేపీ పాలెం, మొగల్తూరు హైవే రోడ్లపై ఆవులు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని, వాటి యజమానులను హెచ్చరించి సమస్యను వెంటనే నివారించాలన్నారు. దర్బరేవు, మర్రితిప్ప గ్రామాల్లో మంచినీటి సమస్య ఉందని తెలుసుకుని సంబంధిత శాఖ అధికారులతో సంప్రదించి తక్షణమే పరిష్కారం చేపట్టాలని సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్ పనుల పురోగతిపై కూడా వివరాలు అడిగి, పూర్తి స్థాయిలో పనులు ఎప్పుడు పూర్తవుతాయో అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం మొగల్తూరు ఎంపీడీవోలు, పిఆర్ఏఈ, పిఆర్‌డిఈ, ఆర్ డబ్ల్యు ఎస్ఏఈ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొల్లేటి లంక గ్రామాల దాహార్తి తీర్చడానికి నీరు విడుదల చేయాలి

**– ఊరూరా బెల్టు షాపులు – అధికారులు వస్తే ఇప్పుడే చూపిస్తాం**

**– మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యుల సవాల్**



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కొల్లేటి లంక గ్రామాల దాహార్తిని తీర్చడంతో పాటు, ఇతర అవసరాల కోసం ఏలూరు కాలువను కట్టివేసేంతవరకు ఆగడాల లంక ఛానల్ తో పాటు, ఇతర అవుట్లెట్లు, ఎస్కేప్ల ద్వారా కాలువ నీటిని అందించాలని,మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలువురు కోరారు.మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు కనమాల రామయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా జడ్పిటిసి సభ్యురాలు తుమ్మగుంట భవాని రంగ హాజరయ్యారు. కార్యక్రమ నిర్వహణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి చేపట్టారు. ఈసందర్భంగా పలువురు సభ్యులు ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉన్నప్పటికీ కొందరికి పనులను చూపటంలో రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో అధికారులు వివక్ష ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ బకాయిలు చెల్లింపులు జరగక కూలీలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. జాతీయ రహదారి విస్తరణ సందర్భంగా అంబరుపేట గ్రామపంచాయతీ పరిధిలోని కొండ్రెడ్డి నగర్ ప్రాథమిక పాఠశాలను తొలగించారని, నష్టపరిహారంగా రూ.28 లక్షల కేటాయింపు జరిగినప్పటికీ నూతన పాఠశాలను ఏర్పాటు చేయలేదని తెలిపారు. మండల పరిషత్ వద్ద నిధుల కొరత ఏర్పడిన నేపథ్యంలో వేసవిలో తాగునీరు సరఫరా, ఇతర అత్యవసర కార్యక్రమాలు చేపట్టేందుకు జడ్పీ నిధుల మంజూరుకు విజ్ఞప్తి చేయాలని సభ్యులను మండల పరిషత్ అధ్యక్షులు కోరారు. కోర్టు ఆదేశాలపై కొల్లేరు ప్రాంతంలో కొన్ని చేపల చెరువుల తొలగింపులో ఆశ్రిత పక్షపాతం చోటుచేసుకుందని,వాస్తవాలను గుర్తించేందుకు వాటి నివేదికలు సభకు సమర్పించాలని ఎం.పిపి. అభయారణ్య అధికారులను కోరారు. మండల పరిధిలోని ప్రతి వీధిలో బెల్ట్ షాపులు కొనసాగుతు న్నాయని, ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యారని పలువురు సభ్యులు ఆరోపించారు. దీనిపై వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించిన ఎక్సైజ్ శాఖ ఎస్సై ప్రసంగాన్ని అడ్డుకోవడంతోపాటు,తమ కూడా ఇప్పటికిప్పుడు వస్తే బెల్ట్ షాపులు చూపుతామని సభ్యులు సవాల్ విసరగా,ఎక్సైజ్ శాఖ ఎస్సై మాట్లాడలేక, మిన్న కొన్నారు. ట్రాన్స్కో భీమడోలు ఎఇ శివాజీ సోలార్ విద్యుత్ పథకం,రాయితీలు,గురించి వివరించారు.

## ఏలూరు నగరంలో వీధి కుక్కల బెడద : కమిషనర్‌కు వినతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భానుప్రతాప్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. నగరంలో స్వైర విహారం చేస్తున్న వీధి కుక్కలను అదుపుచేయాలని కోరారు. వీధి కుక్కల వలన విద్యార్థులు మహిళలు వాహన చోదకులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికే చాలామందిని వీధి కుక్కలు కరావటం జరిగింది. అందువలన ఈ విషయంలో చర్యలు చేపట్టాల్సిందిగా కోరారు. దీనికి సమాధానంగా కమిషనర్ ఇప్పటికే చాలా కుక్కలను పట్టుకున్నారని మిగతా వాటిని త్వరలోనే పట్టుకుని ఇబ్బందులేకుండా చేస్తామని హామీ ఇచ్చారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతాప్ సుబ్రహ్మణ్య శర్మ కే ఎస్ ఎన్ మూర్తి సుంకర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

### వ్యభిచార గృహంపై దాడి : నిర్వాహకుల అరెస్టు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రామచంద్ర రావు పేటలోని సెయింట్ థెరీసా చిన్నపిల్లల గేటు సందులో ఓ గృహంలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారంతో ఆ గృహంపై 2వ పట్టణ సీఐ అశోక్ కుమార్ తన సిబ్బందితో కలిసి సోమవారం దాడి చేశారు. ఆ గృహంలో వ్యభిచారాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను అరెస్టు చేశారు. ఒక బాధితురాలిని గుర్తించారు. ఓవిటుడిని కూడా అదుపులోకి తీసుకున్నారు. 2వేల నగదు 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ బాధితులకు గ్రామ సర్పంచ్ ఆర్థిక సాయం



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల పరిధి వట్టిగుడిపాడు గ్రామ శివారు హరిజనవాడలో సోమవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లుపూర్తిగా కాలిపోయి, కట్టు బట్టలతో వున్న బాధితులకు మంగళవారం గ్రామ సర్పంచ్ యలమర్తి కిరణ్ మై ప్రకాష్ సుమారు పదివేల రూపాయలు విలువగల వంట సామాగ్రి,నిత్యవసర వస్తువులు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, యలమర్తి ప్రకాష్, వీఆర్ఏ విటల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ హయాంలోనే దేశ అభివృద్ధి సాధ్యం



**ఇరగవరం, మేజర్ న్యూస్ :** బి.జె.పి ప్రభుత్వ హయాంలోనే భారతదేశం అభివృద్ధి సాధ్యమతుందని కత్తవపాడుకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త జవ్వాది సుబ్బారావు అన్నారు. దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడానికి ప్రధానమంత్రి మోడీ ఎనలేని కృషి చేసారన్నారు. మోడీ నాయత్వంలో ప్రజలకు సేవ చేయాలని కేంద్ర మంత్రి, నర్సాపురం పార్లమెంట్ సభ్యులు శ్రీనివాస్ వర్మఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ (బి. జె. పి) చేరినట్లు చెప్పారు. గ్రామాల అభివృద్ధి కి పార్టీ నాయకులు శక్తి వంచన లేకుండా పనిచేయాలని కోరారు. కత్తవపాడు బి. జె . పి. గ్రామ అధ్యక్షులు గంటా వెంకటేశ్వరావు (కేబుల్ శ్రీను)తో కలసి పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని చెప్పారు.

# కోకో రైతుల గిట్టుబాటు ధర కోసం కట్టుబడి ఉన్న ప్రభుత్వం





**– రైతుల ముఖాముఖిలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** పామాయిల్ రైతుల తరహాలోనే కోకో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.క్యాంపు కార్యాలయంలో ఎంపీ మంగళవారం కోకో రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఇటీవల ఆగిరిపల్లి పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించినందుకు ఎంపీకి కోకో రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రైతుల మాట్లాడుతూ రాష్ట్రంలో 75 వేల ఎకరాలలో కొబ్బరి,ఆయిల్ పామ్‌లో అంతర పంటగా కోకో సాగు చేస్తున్నామని, రాష్ట్రంలోనే అత్యధికంగా జిల్లాలో కోకో సాగు విస్తీర్ణం ఉందని, అప్పులు చేసి పెట్టుబడి పెట్టి కోకో గింజలు ఉత్పత్తి చేస్తున్నామని ఎంపీ మహేష్ కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. గత సంవత్సరం అంతర్జాతీయ మార్కెట్ లో కిలో కోకో గింజలకు రూ.1040 వరకు ధర వచ్చిందని, ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్ లో కిలో కోకో గింజలకు రూ.700కు పైగా ధర ఉన్నా ప్రస్తుతం కోకో గింజలు కొనుగోలు కంపెనీలు ఆ ధర చెల్లించడం లేదని, పాత, కొత్త గింజల పేరుతో కోకో రైతులను కంపెనీలు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వివరించారు.అనంతరం ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ 2 రోజుల క్రితం కోకో రైతుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కోకో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వారి సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించిందని, త్వరలోనే శుభవార్త వింటారని ఎంపీ రైతులకు భరోసా కల్పించారు.

## అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తత ముఖ్యం

**– అగ్నిమాపకధికారి వెంకటేశ్వరరావు**





**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** అగ్నిమాపక వారోత్సవాల్ల రెండో రోజు భాగంగా మంగళవారం చింతలపూడి లోని కొత్త బస్టాండ్ పాత బస్టాండ్ శారద థియేటర్ ,షాపింగ్ మాల్స్ నందు బ్రోచర్లు, కరపత్రాలను పంచుతూ ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించిన అగ్నిమాపక సిబ్బంది. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు.అగ్నిప్రమాదాల గురించి అవగాహన కల్పించి,అగ్ని ప్రమాదం సంభవించినపుడు వాడవలసిన పరికరాలఅవశ్యకతను వివరించి వాటిని ఉపయోగించే విధానమును తెలియజేశారు. వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు. ఒకవేళ అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని ఏ విధంగా ఆర్పాలి అని ప్రజలకు డెమో ద్వారా తెలియజేసిన అగ్నిమాపక సిబ్బంది. థియేటర్ల వద్ద గల ఫైర్ టూల్స్ విషయాలు గురించి వివరించారు. అలాగే ఇళ్ల వద్ద లేదా పాకలలో గుడిసెలలో గ్యాస్ లీక్ అయినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా వివరించారు. ఫైర్ అధికారి కె.వేంకట రెడ్డి.ఎల్ ఎఫ్ రామకృష్ణ,సిబ్బంది బిరవి కుమార్,బీ.అదిశేషు, టీ.కోటేశ్వర రావు,అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలో పూర్తి కానున్న చింతలపూడి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** శాసన సభ్యుల క్యాంపు కార్యాలయంలో 100 పడకల హాస్పిటల్ నిర్మాణం పై ఇంజనీరింగ్ అధికారులతో,కాంట్రాక్టర్స్‌తో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం శాసనసభ్యులు మాట్లాడుతు 100 పడకల హాస్పిటల్ నిర్మాణానికి రూ.22 కోట్ల రూపాయలతో నాబార్డ్ నిధులు మంజూరు అయ్యాయని,ఇప్పటివరకు 12 కోట్ల రూపాయలు. పనులు పూర్తి చేయడం జరిగిందని పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వచ్చిన తర్వాత 3 కోట్ల రూపాయలు చెల్లింపులు జరిగాయాని తెలిపారు. కాంట్రాక్టర్ అగ్రిమెంట్ ప్రకారంగా మరో 4 కోట్ల రూపాయల పనులు మే నెల మొదటి వారంలో ప్రారంభం కానున్నాయి. ఏది ఏమైనప్పటికి చింతలపూడి పట్టణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు 31కీ హాస్పిటల్ నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో ఆసుపత్రి ప్రారంభోత్సవానికి సన్నద్ధం చేయడానికి ఇంజనీర్లను ఎమ్మెల్యే ఆదేశించారు.

# నూతన ప్రాంగణంలోకి పోలసానిపలి పంచాయితీ కార్యాలయం





**భీమడోలు,మేజర్ న్యూస్ :** పోలసానిపల్లి గ్రామ ప్రజలకు పంచాయితీ సేవలు మరింత సమర్థవంతంగా అందించేందుకు పంచాయతీ కార్యాలయాన్ని అందరికీ అందుబాటులో ఉండే ప్రాంతానికి మార్చినట్లు సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన తెలిపారు. రూ.23 లక్షల ఉపాధి హామీ,గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన నూతన భవనానికి సర్పంచ్ మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ విషయమై శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు సహాయ, సహకారాలతో పాటు అనుమతులను మంజూరు చేసేందుకు సహకరించాలని తెలిపారు. ఇంతవరకు దశాబ్దాల కాలంగా గ్రామపంచాయతీ కార్యాలయం దాదాపుగా శిధిలావస్థకు చేరిన ఆవరణలో ఉండేది. దీనితో వివిధ పనులకు కార్యాలయానికి వచ్చే ప్రజలతోపాటు, పలు కార్యక్రమాలు ,సభలను ఆ ప్రాంతంలో నిర్వహించేందుకు ఇబ్బందిగా ఉండేది. సమస్యను గుర్తించిన సర్పంచ్ సమస్యను శాసనసభ్యుల దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సహకారంతో సమస్యను పరిష్కరించారు. ప్రజలు యథావిధిగా గ్రామపంచాయతీ సేవలను వినియోగించుకోవాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పత్తి మదన్, గంజి సుబ్బారావు, గోవింద్, ప్రవీణ్ పటేల్, పి .సత్యనారాయణ లతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎమ్మెల్సీ జయమంగళ పుట్టినరోజు వేడుకలు



**కైకలూరు,మేజర్‌న్యూస్:** జనసేన నేత ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ 51వ పుట్టినరోజు వేడుకలు మంగళవారం కైకలూరులోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఆయనఅభిమానులు, ఎన్‌డిఏ కూటమి పార్టీల నాయకుల, పార్టీలకు అతీతంగా అభిమానుల కార్యకర్తలు నాయకులు సమక్షంలో అట్టహాసంగా జరిగాయి. నియోజకవర్గం లోని కైకలూరు,కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలకు చెందిన నాయకులు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, రాష్ట్ర అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, జనసేన నాయకులు కార్యకర్తలు, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు , ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మిత్రులకు, తరలివచ్చి జయమంగళ వెంకటరమణకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. భారీ గజమాలతో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణని సత్కరించగా అభిమానులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు, ప్రజలకు అభిమానులకు అందరకు కృతజ్ఞత తెలియజేశారు. మీ చల్లని దీవెనలతో, మీ అభిమాన నాయకుడిగా మీకుఎల్లవేళలాఅండగా ఉంటానని తెలియజేశారు.

## 23 నుండి యేసు కృపా సువార్త సభలు : కన్వీనర్ రామారావు

**యలమంచిలి,మేజర్ న్యూస్.** ఈ నెల 23,24,25 తేదీల్లో యలమంచిలి మండలం చించినాడ బైపాస్ రోడ్డు ప్రక్కన కొప్పాడి భూలోకం కుమారుడు కొప్పాడి శ్రీనివాస రావు,సునీత దంపతుల స్థలంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న సభలను జయప్రదం చేయాలని సభల కన్వీనర్ యేసుకృపా సువార్త సంఘాల అధ్యక్షులు బ్రదర్ విప్పర్తి రామారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ యేసుకృపా సువార్త సంఘము 27వ వార్షికోత్సవం సందర్భంగా ఈ సభలను నిర్వహిస్తున్నాం అన్నారు. సభలను బ్రదర్ జి.ఆర్.ఆర్.స్టాన్లీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. వాక్యోపదేశకులు రెవ.డా.గాబ్రియేల్ గంటా (బెంగళూరు),పాస్టర్ జయరాజు (తాడేపల్లిగూడెం),పాస్టర్ సిల్వ రాజు ( రావులపాలెం) రెవ.వై వెంకటరావు ఏ. ఇ.ఎల్.సి. (గుంటూరు), బ్రదర్ బి.ఆర్.సిరిల్ ఖన్నా (నరసరావుపేట) లు హాజరు కానునట్లు తెలిపారు. బ్రదర్ సన్నీ (పాలకొల్లు) బృందం సంగీతం అందించనున్నట్లు తెలిపారు.ఈ సభలను జయప్రదం చేయవలసిందిగా పాస్టర్ వి.రామారావు కోరారు.

### 17న సర్ సి. ఆర్. రెడ్డి పీ.జీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** సర్ సి.ఆర్.రెడ్డి పీ.జీ కళాశాలలో హైదరాబాద్, విశాఖపట్నం విభాగాలకు చెందిన లారస్ లాబ్స్ వారి ఆధ్వర్యంలో బీ,ఎస్సి(కెమిస్ట్రీ), ఎమ్మెస్సీ (ఆర్గానిక్,జనరల్ ,ఎనలైటికల్, ఫార్మసుటికల్ కెమిస్ట్రీ, బి.ఫార్మసి,ఎం.ఫార్మసీ, ఎలక్ట్రికల్ ,మెకానికల్ విభాగాలలో డిప్లమా చేసిన విద్యార్థులకు గురువారం 17వ తేదీ సి.ఆర్.రెడ్డి పీజీ కళాశాల సెమినార్ హాల్ నందు ఉదయం గం.9.30 నిమిషాలకు వివిధ విభాగాలలో పని చేయుటకు ప్రాంగణ ఎంపికలు జరుగుతాయి. ప్రోసెస్ ఆర్ అండ్ డి,క్వాలిటీ కంట్రోల్,ఫార్ములేషన్ క్వాలిటీ ఎస్యురెన్స్,ఫార్ములేషన్ ప్రొడక్షన్, ఏ.పీ.ఐ.ప్రొడక్షన్ విభాగాలలో ఎంపికలు జరుగుతాయని, కనుక జిల్లాలోని వివిధ కళాశాలలో 2024 సంవత్సరంలో ఉత్తీర్ణత పొందిన,2025వ విద్యాసంవత్సరంలో చివరి సంవత్సరం చదువుతున్న అర్హతలు అని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ ఎంపికలకు హాజరు కావచ్చునని సర్ సి.ఆర్.రెడ్డి విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ ఎం.బి.ఎస్.వి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వివరాలకు పిజి కళాశాల ప్లేస్మెంట్ అధికారి అయిన డా.టి.సుబ్రహ్మణ్యం - 9100934943,కళాశాల డైరెక్టర్ డా.వి.ఆర్.ఎస్. బాబు యలమర్తి - 9505340399, ప్లేస్మెంట్ కో-ఆరినేటర్ ఎం.ఉపేంద్ర - 9951759789ని సంప్రదించాలని అన్నారు.

# ఇసుక అందుబాటులో ఉంచేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు





– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన మంగళవారం జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఆర్డీవోలు, డిటిఓ, మండల రెవెన్యూ అధికారులు, ఇసుక స్టాక్ పాయింట్స్ నిర్వహణ ఏజెన్సీదారులు, ట్రాన్స్పోర్ట్ వాహన యజమానులతో ఇసుక సరఫరాపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక రీచ్‌లు అందుబాటులో లేనందున రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి కొరత లేకుండా ఇసుకను సరఫరా చేసేందుకు ప్రభుత్వం తూర్పుగోదావరి జిల్లా పెండ్యాలలో ఓపెన్ ఇసుక రీచ్‌ని పశ్చిమగోదావరి జిల్లాకు మాత్రమే ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాకు 5 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యంగా నిర్ణయించుకొని రానున్న వర్షాకాలం కంటే ముందుగా ప్రతి నియోజ కవర్గంలో 70 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను డంపు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని రవాణా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని నియోజకవర్గం ప్రధాన కేంద్రాలలో భీమవరం, ఆచంట, నరసా పురం, పాలకొల్లు, తణుకు, ఉండి, తాడేపల్లి గూడెం స్టాక్ యార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతిరోజు సుమారు 60 ట్రక్కులకు తక్కువ కాకుండా జిల్లాకు ఇసుక రవాణా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి,జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి బి.రవికాంత్,ఆర్డీవో ఉమామహేశ్వరరావు, జిల్లా భూగర్భ జల శాఖ అధికారి కె.గంగాధర్, ధవలేశ్వరం గోదావరి రివర్ కన్జర్వేటర్ ఈఈ ఆర్.కాశీ విశ్వేశ్వరరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ ఎస్.రమేష్, తహసిల్దార్లు పాలకొల్లు వై.దుర్గా కిషోర్, భీమవరం రావి రాంబాబు, ఉండి కె.నాగార్జున,తాడేపల్లిగూడెం ఎం.సునీల్ కుమార్, తణుకు డి వి ఎస్ అశోక్ వర్మ,ఆచంట కనకరాజు, నరసాపురం ఐతం సత్యనారాయణ, ఏజెన్సీలు, టిప్పర్స్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పిఎం సూర్యఘర్ పథకానికి ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులను గుర్తించాలి






– విద్యుత్ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం

**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సీఎం సూర్యఘర్ పథకం అమలుపై జిల్లాలోని విద్యుత్ శాఖ ఈఈలు,డిఇలు,ఏ ఈ లతో మంగళవారం గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఇప్పటివరకు 14,392 దరఖాస్తులు రిజిస్ట్రేషన్ చేయగా 917 గృహాలకు మాత్రమే సోలార్ విద్యుత్తును ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. జిల్లాలో ఈ పథకం అమలు అనుకున్నంత వేగంగా జరగటంలేదని అసహనం వ్యక్తం చేశారు. కనీసం నెలకు ప్రతి మండలానికి 24 కనెక్షన్లు పూర్తి చేసేలా శ్రద్ధవహించాలని అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ప్యానెల్స్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ స్థలాలను గుర్తించాలి అన్నారు. ఈ 15 వ తేదీ వరకు జిల్లాలో మొత్తం 88 సోలార్ కనెక్షన్లు మాత్రమే ఏర్పాటు చేయడంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రౌండింగ్ పూర్తి అయిన 123 గృహములకు మీటర్లను బిగించి వెంటనే వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారిని ఆదేశించారు. సోలార్ విద్యుత్ కు దరఖాస్తు చేసుకొని 13,285 పెండింగ్ లో ఉన్న వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. సోలార్ ప్యానల్ ఏర్పాటుపై త్వరితగతిన పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక చర్య లు తీసుకుని పురోగతి సాధించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫిడెన్స్ హాల్ నుండి జిల్లా విద్యుత్ శాఖ అధికారి రఘునాథ్ బాబు, గూగుల్ మీట్ లో జిల్లాలోని అందరూ విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌లో పరిష్కారం కాని సమస్యలు అర్జీదారునికి తెలపాలి





– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు,మున్సిపల్ కమిషనర్లతో పిజిఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారం,వర్క్ ఫ్రంహెూం,ఈ కేవైసీ,ఆధార్ నమోదు అంశాలపై శాఖల వారిగా గూగుల్ మీట్ ద్వారా మంగళవారం సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షిస్తున్న లక్ష్యం మేరకు ఫిర్యాదులు పరిష్కారం కావడం లేదన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు సమగ్రమైన దర్యాప్తు జరిపి పి జిఆర్ఎస్‌కి సంబంధించిన నోడల్ అధికారికి జిల్లా అధికారులు అందజేయాలని అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 21,773 అర్జీలు అందగా 20,355 పరిష్కరిం చడం జరిగిందన్నారు. ఫిర్యాదు దారులకు నోటీసు ఇవ్వకుండా, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా ఫిర్యాదులు ముగించరాదన్నారు. పిర్యాదుదారు సంతృప్తి పడే విధంగా సమస్య పరిష్కారం కావాలన్నారు. వచ్చే సమీక్ష సమావేశంలో మండల, పంచాయతీలవారీగా అర్జీలను సమీక్షిస్తానని,కావున అధికారులందరూ ఫిర్యాదులు పరిష్కారాంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అధికారులును ఆదేశించారు. రీ సర్వే, వర్క్ ఫమ్ హెూమ్, మిస్సింగ్ హౌస్ హెూల్డ్ డేటా నమోదు, అంగన్వాడి పిల్లలకు ఆధార్ నమోదు, తదితర సర్వేలను ప్రణాళికబద్ధంగా ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు గామ, వార్డు, సచివాలయ సిబ్బంది పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను, మున్సిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు , జిల్లా, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరేశలింగం విశిష్ట పురస్కార గ్రహీత రామకృష్ణకు సత్కారం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** హిందూ యువజన సంఘం (వైఎంహెచ్ఏ) సభ్యులు ప్రముఖ సాంఘిక నాటిక రచయిత దర్శకులు నటులు పెదపాటి రామకృష్ణకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే కందుకూరి వీరేశలింగం విశిష్ట పురస్కారం జిల్లా స్థాయిలో ప్రకటించిన సందర్భంగా హిందూ యువజన సంఘం మేనేజ్మెంట్ ఘనంగా సత్కరించింది. కమిటీ అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి కెవి సత్య నారాయణ కోశాధికారి కానాల బాల రమేష్, ఉపాధ్యక్షులు యిరదల ముద్దుకృష్ణ, జాయింట్ సెక్రెటరీ సిహెచ్ సాయి తేజ,ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రెసిడెంట్ జవ్వాజి మోహన్ విటల్, కార్యదర్శి మజ్జి సూర్యకాంతరావు సహాయ కార్యదర్శి కె.బి రావు మంగళవారం పెదపాటి రామకృష్ణను ఘనంగా సత్కరించారు. ఎన్నో సాంఘిక నాటక నాటకాలు ప్రదర్శించడమే కాకుండా హేలాపురి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా హిందూ యువజన సంఘం వైఎం హెచ్ ఏ సభ్యునిగా కళారంగానికి ఎంతో సేవ చేస్తున్నటు వంటి పెదపాటి రామకృష్ణ కి ప్రతిష్టాకర కందుకూరి వీరేశలింగం విశిష్ట పురస్కారం రావటం ఏలూరుకి గర్వకారణం అని హిందూ యువజన సంఘం సభ్యులు వారికి అభినందనలు తెలిపారు.

# రెవిన్యూ శాఖపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి





**ఏలూరు,మేజర్ న్యూస్ :** రెవిన్యూ శాఖకు సంబంధించి పలు అంశాలపై రెవెన్యూ సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు. కలెక్టర్‌లోని గౌతమి సమావేశపు హాలులో మంగళవారం రెవిన్యూకు సంబంధించిన భూ బదలాయింపులు, 22(ఎ),అసైన్మెంట్, జిఓ నెం:30 రెగ్యులేషన్, ఆర్ఓఆర్ చట్టాలలో సవరణలు, తదితర అంశాలపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు సంబంధించి రెవిన్యూకు సంబంధించిన భూ బదలాయింపులు, 22 (ఎ), అసైన్మెంట్, జిఓ నెం:30 రెగ్యులేషన్,ఆర్ఓఆర్ చట్టాలలో సవరణలు,తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు జారీ చేసే నిబంధనలు,తదితర అంశాలపై రెవెన్యూ సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ విశ్వేశ్వరరావు,నూజివీడు సబ్-కలెక్టర్ స్మరణ్ రాజ్, ఏలూరు,జంగారెడ్డిగూడెం ఆర్డీఓలు అచ్యుత్ అంభరీష్,రమణ, జిల్లా రిజిస్టరు, ఫారెస్ట్, దేవాదాయ శాఖ అధికారులు,ఏ.డి.సర్వే ,తహసీల్ధారులు పాల్గొన్నారు.

# గత ఐదేళ్లు అభివృద్ధి శూన్యం





**– కొవ్వాడ,అన్నవరంలో రూ.1కోటి 78 లక్షలతో అభివృద్ధి పనులు**
**– 7 సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి వర్మ,ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం,మేజర్ న్యూస్ :** గత ఐదేళ్లపాటు రాష్ట్రంలో అభివృద్ధి పనులు శూన్యమని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ విమర్శించారు. మంగళవారం భీమవరం మండలం కొవ్వాడ అన్నవరం గ్రామంలో సుమారు రూ.1 కోటి 78 లక్షల అభివృద్ధి పనులకు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు)తో కలసి కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ శంకుస్థాపన చేశారు. సుమారు రూ కోటి 28 లక్షలతో 7 సీసీ రోడ్లకు శంకుస్థాపన, 2 సీసీ రోడ్లు రూ.10 లక్షలతో సంపు నిర్మాణం, రూ 40 లక్షలతో పీడబ్ల్యుఎస్ పథకంతో రెండు మైక్రో పిల్టర్లను కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు ప్రారంభించుకుంటున్నామని, ఐదేళ్ల తరువాత అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి వర్మ అన్నారు. అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. అభివృద్ధి అంటేనే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి రుజువు అయ్యిందని అన్నారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో పూర్తిస్థాయిలో మంచి నీటిని అందించడమే లక్ష్యమని అన్నారు. గ్రామాల్లోని మోడరన్ గ్రామాలుగా తీర్చిదిద్దడమే కూటమి ధ్యేయమని, ప్రతి గ్రామాల్లోని ప్రజల కోరిక మేరకు సీసీ రోడ్లు, డ్రెయిన్లు ఎన్నో అభివృద్ధి పనులను చేస్తున్నామని అన్నారు. ఈ తొమ్మిది నెలల్లో ప్రతి గ్రామంలోనూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించు కున్నామని, కొవ్వాడ అన్నవరంలో సుమారు రూ.కోటి 78 లక్షలతో అభివృద్ధి పనులు చేసుకున్నామని అన్నారు. రానున్న రోజుల్లో మరెంత అభివృద్ధి పనులను ప్రారంభించు కుందమని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ ఇన్ ఛార్జ్లు, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

## కందుకూరి విశిష్ట పురస్కారంకు ఎంపిక



**పాలకొల్లు, మేజర్న్యూస్:** కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి, రంగస్థల నటుడు మానాపురం సత్యనారాయణ జిల్లా కందుకూరు పురస్కారానికి ఎంపికైయ్యారు. ఏప్రయల్ 16 కందుకూరు వీరేశలింగం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ తుమ్మలపల్లి వారి కళా క్షేత్రంలో ఈఅవార్డును అందజేయ నున్నారు.రాష్ట్రంలో ముగ్గురికి రాష్ట్ర అవార్డులు,130 మందికి జిల్లా కందుకూరు పురస్కారాలు అందజేయనున్నారు. మానాపురం సత్యనారాయణకు కందుకూరి రంగస్థలం పురస్కారం రావడం పట్ల పాలకొల్లు కళా పరిషత్ అధ్యక్షులు కేవీ కృష్ణ వర్మ, గౌరవాధ్యక్షులు మేడికొండ శ్రీనివాసరావు (చౌదరి )ఉపాధ్యక్షులు డాక్టర్ కెఎస్పిఎన్ వర్మ ,విటాకుల రమణ,కార్యదర్శి జక్కంపూడి కుమార్ కోశాధికారి కొనిజేటిగుప్త, సహాయ కార్యదర్శి దాసరి నాని ,రెడ్డి వాసు కార్యవర్గ సభ్యులు షేక్ పీర్ సాహెబ్, సోమంచి శ్రీనివాస శాస్త్రి ,నడపన శ్రీనివాస్ ,అంగర వీరభద్ర కుమార్, కొల్లి కొండ ప్రసాద్, జిఎస్ఎన్ఆర్సి రవి అభినందనలు తెలిపారు.

## కోడి వ్యర్థాల లారీ సీజ్ : ముగ్గురిపై కేసు నమోదు



**పెదపాడు,మేజర్న్యూస్ :** నూజివీడు డిఎస్పి కెవివిఎన్ వి ప్రసాద్ ,పెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఆదేశాలపై పెదపాడు ఎస్ఐ కట్టా శారదా సతీష్ కోడి వ్యర్థాలు అక్రమ రవాణాపై దాడులు నిర్వహించారు. ఎస్ఐకి రాబడిన సమాచారం మేరకు వడ్డీగూడెం గ్రామంలో కోడి వ్యర్థాలు కలిగి ఉన్న లారీ,లారీలో ఉన్న కోడి వ్యర్థాలను చెరువులో వేస్తుండగా ఎస్ఐ సీజ్ చేశారు. వాహన డ్రైవర్, వాహన యజమాని,చేపల చెరువు యజమానిపై కేసు నమోదు చేసి కోడి వ్యర్థాలను ధ్వంసం చేశామని ఎస్ఐ సతీష్ తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు చదువు ఎంతో ముఖ్యం

**– ఉల్లాస్ను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ నాగరాణి**



**భీమవరం,మేజర్న్యూస్ :** కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉల్లాస్ కార్యక్రమంపై జిల్లాస్థాయి కన్వర్జెన్సీ కమిటీ సమావేశాన్ని మంగళవారం సంబంధిత కమిటీ మెంబర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఉల్లాస్ పథకం ప్రధానంగా పెద్దలతో సహా అధికారిక పాఠశాల విద్యను కోల్పోయిన ప్రతి ఒక్కరికి విద్యా అవకాశాలను అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా దేశంలోని ప్రతి వ్యక్తిని అక్షరాస్యత వెలుగుతో సాధికారపరచడమేనని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు జిల్లాలోని 21,628 మంది స్వయం సహాయక సంఘాల మహిళ సభ్యులను లక్ష్యంగా చేసుకొని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పట్టణాభివృద్ధి సంస్థలు పూర్తిస్థాయిలో మిళితం కావాలని ఆదేశించారు. మే ఐదో తేదీ నుండి సెప్టెంబర్ 20వ తేదీ వరకు ఆరు నెలల పాటు ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతను పెంపొంది చడం జరుగుతుందని తెలిపారు.అంగన్వాడి కేంద్రాలలో ప్రతిరోజు ఒక గంట పాటు విద్యను నేర్పించడం జరుగుతుందని అన్నారు.మండలాల వారిగా అక్షరాస్యత లక్ష్యాలను నిర్దేశించి అంగన్వాడి భవనాలను అందుబాటులో ఉంచి శిక్షణ ఇవ్వాలని తెలిపారు.ఈ సమావేశంలో వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ జి.సిహెచ్.ప్రభాకర్, కమిటీ సభ్యులు డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మెప్మా ఏవో జి.హెప్సిబా, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి బి.సుజాత రాణి, డీఈవో ఆఫీస్ ఏడి సత్యనారాయణ, జడ్పీ సూపరింటెండెంట్ బివిఎస్వి శర్మ, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, డిపిఓ కార్యాలయం సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రలో చురుగ్గా కొనసాగుతున్న సిల్వర్ జూబ్లీ భవన నిర్మాణం పనులు



**నర్సాపురంరూరల్, మేజర్న్యూస్:** మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో సిల్వర్ జూబ్లీ భవన నిర్మాణం పనులు చురుగ్గా కొనసాగుతున్నా యి. కళాశాలల చైర్మన్ కేవీ సత్యనారాయణ దంపతులు భూమి పూజ చేశారు. మంగళవారం కళాశాలలో చైర్మన్ కెవిసత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి సూర్య ప్రతినిదితో మాట్లాడారు. రూ8కోట్ల వ్యయంతో 25 గదులను నిర్మిస్తున్నామని, జి ప్లస్ ఫోర్ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. తరగతి గదులతో పాటు, పాలకవర్గ కార్యాలయాలు ఈ భవనంలో ఉంటాయన్నారు. భూమి పూజ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడు ఎర్రంశెట్టి మృతి



**పాలకొల్లు,మేజర్న్యూస్:** 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ టీచర్ల సుదీర్ఘ పోరాటంలో జిల్లా అధ్యక్షుని హెూదాలో అలుపెరిగిన పోరాటం చేసిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఎర్రంశెట్టి సుబ్బారాయుడు(60) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమ వారం మృతి చెందారు. ఈయనకి భార్య,ఇరువురు కుమార్తెలు కలరు, భీమవరంలో ఉద్యోగం చేశారు. సుబ్బారాయుడు మృతికి రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, ఎడ్ల మురళీకృష్ణ మండేల ఫణి, విన్నకోట వెంకటరమణ, బోణం నాగబాబు, జి వీరాస్వామి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు

**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:**ఏప్రిల్ 14న అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా మండల పరిధి చోప్పరమెట్ల తాడేపల్లి గ్రామంలో సోమవారం అయ్యప్ప స్వామి పూజ ,భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దల సహకారంతో అన్నవితరణనిర్వహించారు.పూజా కార్యక్రమం కోటేశ్వరావు గురు స్వామి, పసుపులేటి అనూష్, పల్లగాని వెంకట కోటేశ్వరావు, భజన కార్యక్రమం సింహాద్రి శ్రీనివాసరావు (తాడేపల్లి శర్మ),పల్లగాని శ్రీనివాసరావు, భక్త బృందం, అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వరదరాజుల అలంకారంలో స్వామి వారు



**నర్సాపురం,మేజర్న్యూస్ :**శ్రీ ఎంబర్ మన్నారుస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. స్వామి వారు ప్రతిరోజు ఒక అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం మాడవీధుల్లో ఊరేగిస్తున్నారు. మంగళవారం వరదరాజుల అవతారంలో దర్శనమిచ్చారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు. ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త, ఈవో పర్యవేక్షించారు.